రాగం: ఆభేరి

తాళం: ఝంపె

పలుకుదేనెల తల్లి పవళించెను

కలికితనమున విభుని కలిసినది గాన

1. నిగనిగని మోముపై నెఱులు గెలకుల జెదర

పగలైనదాక జెలి పవళించెను

తెగని పరిణతులతో దెల్లవాఱినదాక

జగదేకపతి మనసు జట్టిగొనె గాన

2. కొంగుజాఱిన మెరుగు గుబ్బలొలయగ దరుణి

బంగారు మేడపై పవళించెను

చెంగలువ కనుగొనల సింగారములు దొలక

అంగజగురునితోడ అలసినదికాన

3 మురిపెంపు నటనతో ముత్యాలమలగుపై

పరవశంబున దరుణి పవళించెను

తిరువేంకటాచలాధిపుని కౌగిట గలసి

యరవిరై నునుచెమట నంటినదిగాన